# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

సర్క్యులర్ నెం.16/2025 — తేది. 20-03-2025

## రంజాన్ పండుగ శుభాకాంక్షలతో....

డియర్ కామ్రేడ్స్,

తేది. 10-03-2025న జరగాల్సిన వేజ్ రివిజన్ కమిటీ సమావేశము వాయిదా పడింది మీ అందరికీ తెలుసు, కారణం వేజ్ కమిటీ చైర్మన్ గారు ఆ రోజు నుండే ట్రైనింగ్‌లో వెళ్ళారు. వారికి ఒక సం॥ము సర్వీసు వున్నది. ఏళ్ళ తరబడి ఎదురు చూస్తున్న వేజ్ అగ్రిమెంట్ ఒక కొలిక్కిరాగలదని తెలిసిన తరుణంలో వారిని ట్రైనింగ్‌కు పంపడం అందరినీ నిరాశలో ముంచివేసింది. మరియు వారు రాగానే తదుపరి సమావేశము తేదీని నిర్ణయిస్తారని తెలిసినది. ఈ నేపధ్యంలో బి.ఎస్.ఎన్.ఎల్.లో వున్న అన్ని యూనియన్లు, అసోసియేషన్లు ఎన్.ఎఫ్.టి.ఇ. యూనియన్ ఆఫీసులో సమావేశమై వేజ్ రివిజన్, పి.ఆర్.సి.పై 3 గంటలకు పైగా సుదీర్ఘమైన చర్చలు జరిపినారు. ఏదేమైనా దాన్ని సాధించుకోవాలని ఒక నిర్ణయానికి కూడా వచ్చారు. అది సాధించుటకు చేయాల్సిన చర్యల గురించి, 19-03-2025న తిరిగి సమావేశము అవుదామని నిర్ణయించి సమావేశాన్ని కూడా జరిపారు. కానీ 2 గంటలకు పైగా చర్చించిన తరువాత కేంద్ర నాయకులలో ఐక్యత లోపించి ఏ నిర్ణయాన్ని తీసుకోకుండా సమవేశం ముగించివేశారు. ఇది మంచి పరిణామము కాదు. మరియు వీరందరు కూడా సెకండ్ వి.ఆర్.ఎస్. వస్తే దాన్ని వ్యతిరేకించాలని నిర్ణయించారు. కావున మనము మొదటి నుండి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఈ స్టేజ్‌లో వున్నాము. కావున నిరుత్సాహపడవలసిన అవసరం లేదు. 3 వ వేజ్ రివిజన్ గురించి నిర్విరామంగా కృషి చేస్తున్నాము. మంచి జరగగలదని ఆశిద్దాం. అందుకే ఐక్యతను తేవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము గ్రహించాలి.

2) 2008లో ట్రాన్స్‌ఫర్ పాలసీ పై కార్పోరేట్ ఆఫీస్ కొన్ని గైడ్ లైన్స్ ఇచ్చినది. అవి ఇప్పటి వరకు అమల్లో వున్నాయి. కానీ రిస్ట్రక్చరింగ్ అనే పేరుతో బి.ఎ./ఒ.ఎ. కాన్సెప్ట్ వచ్చిన తరువాత ట్రాన్స్‌ఫర్ పాలసీలో కొన్ని మార్పులు, చేర్పులు చేయాలని మేనేజ్‌మెంట్ ఒక కమిటీని ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలు కనుక్కొని కొత్త పాలసీని తేవాలని ఆలోచనలో వున్నది. దానిలో భాగంగ ఎన్.ఎఫ్.టి.ఇ. తన అభిప్రాయాలను మేనేజ్‌మెంట్ ముందు వుంచినది.

(ఎ) గ్రూప్ "సి" "డి" వారు డివిజనల్ క్యాడర్ కనుక వారిని ఒ.ఎ.నుండి బి.ఎ.కు, బి.ఎ. నుండి ఒ.ఎ.కు ట్రాన్స్‌ఫర్లు చేయవద్దని తెలియజేశాము. ఇది రీస్ట్రక్చరింగ్ వచ్చినప్పుడే అందులో పొందుపర్చడమైనది.

(బి) రూల్ 8, రూల్ -9 ట్రాన్స్‌ఫర్ల విషయంలో కొంత వెసులు బాటు కల్పించాలని కోరడం జరిగినది. ముఖ్యంగా కూలింగ్ పీరియడ్‌ను 2 నుండి 3 సంవత్సరాలకు పెంచాలని, రూల్ 9లో వెళ్ళిన వారికి వ్యవధిని 4, 5 సం॥లలకు పొడిగించాలని తెలియజేశాము. సర్ప్లస్ మరియు డెఫిసిటీ పేరుతో రూల్ 8 ట్రాన్స్‌ఫర్లపై రాద్ధాంతం చేయవద్దని తెలియజేశాము. స్పౌజ్ కేసులు మరియు కారుణ్య నియామకాలలో వచ్చిన వారి విషయాలలో లేని పోని అడ్డంకులు కల్పించవద్దని తెలియజేశాము.

(సి) ఉద్యోగి వయస్సు 55, 56 సం॥లు వున్న వారిని బదిలీల నుండి మినహాయించాలని చెప్పాము. అదే విధంగా మహిళా ఉద్యోగులను రూరల్ మరియు రిమోట్ ఏరియాలకు బదిలీ చేయవద్దని చెప్పాము. మేనేజ్ మెంట్ అన్ని యూనియన్ల అభిప్రాయాలు కనుకొన్న తరువాత కొత్త పాలసీ తేవచ్చుని తెలుస్తోంది. వి.ఆర్.ఎస్. తర్వాత సిబ్బంది చాలా తక్కువైపోయారు. పనులన్నియూ ఔట్ సోర్సింగ్ విధానములో చేయడములో



Scanned With Scanner App Lite

ఉత్సాహం చూపుట చూస్తున్నాము. కావున మిగిలి వున్న ఉద్యోగులను బదిలీల పేరుతో మనస్థాపానికి గురి చేయకుండా వారితో పని చేయిచుకోవాలని తెలియజేశాము. ఇవి ముఖ్యమైనవి.

3) బి.ఎస్.ఎన్.ఎల్.లో చాలా సంవత్సరముల తర్వాత ఈ మధ్యలో కొంత రెవెన్యూ పెరిగింది. కావున 'మార్చ్ 2025' ని రెవెన్యూ నెలగా కార్పోరేట్ ఆఫీసు నిర్ణయించింది. అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రెవెన్యూ పెంచాలనే ఆలోచనలో వున్నది. దానికి మనమందరము సహకరించాలి. ఈ మధ్యలో మన సి.ఎం.డి. గారు ఉద్యోగులను ఉత్తేజపర్చడానికి 'చైర్మన్ ట్రాఫీ', 'సి.ఎం.డి. గోల్డ్ మెడల్' అనే కార్యక్రమము నిర్వహిస్తానని తెలియజేశారు. వారి ఉద్దేశములో ఎవరైతే ఏ జిల్లా లేక సర్కిల్ అయినా రెవెన్యూ పెంచినచో పై తెలియజేసిన రివార్డులను అందజేస్తామని తెలియజేశారు. అదే విధంగా మొన్న జరిగిన మహిళా దినోత్సవ సందర్భముగా ప్రతి సర్కిల్‌లో ఒక ఎగ్జిక్యూటీవ్ మరియు ఒక నాన్ ఎగ్జిక్యూటీవ్‌ల ఉత్తమ సేవలను గుర్తించి వారికి పారితోషికము మరియు సర్టిఫికెట్లు ఇవ్వాలని నిర్ణయించారు. మన రాష్ట్రంలో శ్రీమతి కె. నాగలక్ష్మి, ఎస్.డి.ఇ. కరీంనగర్ గారికి ఎగ్జిక్యూటీవ్ క్యాటగిరీలో మరియు శ్రీమతి హెతి జీబా బోగిరి. జె.ఇ. హెచ్.టి.డి. గారికి నాన్ ఎగ్జిక్యూటీవ్ క్యాటగిరీలో పురస్కారాలు లభించినది. వారికి ఎన్.ఎఫ్.టి.ఇ సర్కిల్ యూనియన్ శుభాబివందనములు తెలియజేస్తున్నది.

4) తేది. 18-03-2025న ఢిల్లీలో కేంద్ర ట్రేడ్ యూనియన్లు ఒక కన్వెన్షన్‌ను ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై సుదీర్ఘంగా చర్చలు జరిపి మే 20, 2025న ఒక రోజు సమ్మెను చేయాలని పిలుపునిచ్చారు. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం మెల మెల్లగా కార్మికుల హక్కులన్నింటిని కూలదోయాలన్న ప్రయత్నంలో వున్నది. దానిని మనం వ్యతిరేకించక పోతే కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా యుండును. కావున మనము కేంద్ర ట్రేడ్ యూనియన్లు తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి వుండాలని కోరుచున్నాము.

5) తేది. 18-03-2025న కరీంనగర్ జిల్లా 9వ వార్షిక సమావేశము ఫిల్మ్ భవన్‌లో కా॥ వి. శ్రీరాం రెడ్డి గారి అధ్యక్షతన జరిగింది. ముందుగా ఎన్.ఎఫ్.టి.ఇ. జెండాను సంయుక్తంగా కా॥ వి. శ్రీరామరెడ్డి మరియు కె. భగవాన్ రెడ్డి గార్లు ఎగుర వేశారు. కా॥ సి.హెచ్. లింగాచారి, జిల్లా కార్యదర్శి మరియు కా॥ కె. రాధ, కోశాధికారి గార్లు వార్షిక నివేదిక మరియు జమాఖర్చుల నివేదికను సభలో వుంచగా సభ మార్పులు చేర్పులు చేయకుండా ఆమోదించింది. ఈ సమావేశానికి సీనియర్ నాయకులైన కా॥ వి. మహేష్ మరియు కా॥ వేణుగోపాల్ రావు గార్లు హాజరై ప్రసంగించారు. అదే విధంగా స్నేహ జిల్లా కార్యదర్శి కా॥ సంతోష్ కుమార్ మరియు ఎ. శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి సేవా బి.ఎస్.ఎన్.ఎల్, గార్లు హాజరై ప్రసంగించారు. అదే విధంగా జిల్లా డి.జి.ఎం. గారైన పి. అజయ్ కుమార్ గారు కూడా సభకు వచ్చి జిల్లాలో జరుగుచున్న అభివృద్ధి పనుల గురించి సవివరంగా తెలియజేశారు. ఆ తరవాత సర్కిల్ కార్యదర్శి మాట్లాడుతూ వేజ్ రివిజన్ పరిస్థితి మరియు సెకండ్ వి.ఆర్.ఎస్.పై నున్న పరిస్థితిని వివరంగా తెలియజేశారు. అంతకు ముందు జిల్లా కార్యదర్శి జిల్లాలో జరుగుచున్న పనుల గురించి కూడ వివరించారు. వారు సభకు వచ్చిన అతిధులందరినీ పుష్పగుచ్ఛాలు మరియు శాలువలతో సత్కరించారు. భోజన విరామం తరవాత ఎన్నికలు జరిగినవి. కా॥ పి. ఫణి రాజారావు టి.టి. జిల్లా అధ్యక్షులుగా, కా॥ సి.హెచ్. లింగాచారి టి.టి. జిల్లా కార్యదర్శిగా మరియు కా॥ ఎన్. రమేష్ బాబు జె.ఇ. జిల్లా కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సమావేశములో కా॥ వి. శ్రీరాం రెడ్డి గారు జిల్లా యూనియన్‌కు రూ. 5,000/-లు విరాళం ఇచ్చారు. వారికి ధన్యవాదములు. కా॥ సి.హెచ్. లింగాచారి జిల్లా కార్యదర్శి గారి వందన సమర్పణతో సభ ముగిసింది.

విప్లవాభివందనములతో...

భవదీయుడు,

(కా॥ ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి, ఎన్.ఎఫ్.టి.ఇ.తెలంగాణ

ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ * కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి * లాంగ్ లివ్ బి.ఎస్.ఎన్.ఎల్.

Scanned With Scanner App Lite